కన్యావరణం

[కథ]

శ్రీ జయంతి కుమారస్వామి

శ్రీనివాస్ అన్నట్టు ఒత్తిడి చేస్తున్నకొద్దీ రామ్మూర్తి మనస్సు వెనక్కు వడకడం మొదలెట్టింది. నిజానికి సీతతో పెళ్లి తనకు ఎప్పుడు దవుతుందా. ఎప్పుడవుతుందా అని నిరంతరం కలగస్తూన్నది తను. తొందర తొందరపడుతూన్నది తను. వెంకటపతి కనులు చదివి మనస్సు నివ్వనుంటూనే- సీత ఎప్పుడు కాపరానికి వొస్తుందా అని తపనపడుతోంది తను. యింకా పెళ్లి కాకపోయినా, అవటానికి ఎన్ని అడ్డంకులో ఉన్నా, పెళ్లి అయినట్లేగూడా అప్పుడప్పుడు తన మనస్సే హెచ్చరించి-సీత ఎప్పుడు కాపరానికి వొస్తుందా? అని తొందరపడుతోంది గూడా తన మనస్సే.

"ఏమైనా సరే ఈ మాఘపౌర్ణమిరూపాలో రామడిపెళ్లి అయితీరాలి, అని అన్న అనగానే- రామ్మూర్తి- కాస్త- కాస్తేమిటి- నీలయినంత వెనక్కు అడుగేయడం మొదలెట్టాడు.

'పరీక్షలు కానీ రాదుటండీ' అని వొదిన మాటలు కలిపింది అమ్మో అవిడేగదీ? తన్ను వెనకేసుకొచ్చిన ట్టుంటుంది, పైకి మళ్లీ. అన్నయ్య వీలుగా మాట్లలంటానికి దారి కల్పించడం కాదూ, అమ్మో -

"ఇలాగైనే-వాడు వెందరాళే పాపపు తాడు. ఏమైనా సరే-కేమాఘ పాల్గుణాల్లో పెళ్లి చేయాలి" అన్నాడు ఘట్టిగా అన్నయ్య.

పుస్తకాలు తిప్పుటం తిరవాయి, అక్షరాలు అలక్కుపోయి, అందులోంచి సీతబొమ్మ పద్మంలాగా మెలుచుకొస్తుంది ఎంతసేపు చూస్తున్నా చూడ బుద్ధే అవుతుంది. మళ్లీ క్లాసులో అదలు సీత కనబడ్డా, చూడటం ఎలాగో వుంటుంది. అన్నయ్య అన్నట్లు ఈ మాఘపాల్గుణాల్లో, ఎలా అవుతుందీ పెళ్లి. రిజల్టు వొచ్చాక - ఆలోచిద్దాం అని సీత చూచాయగా అనేసింది. అన్నయ్య యేమో పట్టుపట్టుతున్నాడు. సీతకూడా యింత వ్యధ పడుతోందా?

సీతకేం మహారాజ, దానికి ఈ కష్టనష్టాలు ఏమీ లేవు. అది ఎంత చేస్తే అంతే వాళ్ల యింటో.

'నాన్నా' అని అని అది ఆనడం తగవాయి. వాళ్ల నాన్న అంతా చేసేస్తాడు సీత, "యింకా చదువుతా నాన్నా అందో- 'అల్లాగే చదువుకో అమ్మ అంటాడు. 'మా నేస్తా' నంటే - అల్లాగే అనే అమ్మా అంటాడు.

"నేను డాన్స్ నేర్చుకుంటా నాన్నా- అంటే అల్లాగే నేర్చుకో అమ్మా అంటాడు. అదే అన్నయ్య అవునేనా,... "ఛీ. తప్పమ్మా. ఈడాన్సులూ, రొమాన్సులూ మనకు కావమ్మా" అంటాడు.

ఎన్ని చెప్పినా తల్రి తండ్రే అన్న అన్నే.

తల నా దిక్కిందనుకుని కాఫీహోటలుకు పోయి, కతి, అలా ఫిలిం చూసి యింటికి వచ్చాడు రామ్మూర్తి. ఒకటి గూడా కాలి లా డోను చూస్తున్నంతసేపూ సీతను చూస్తున్నట్టే వుంటుంది. హెచ్చండ్ పిక్చర్సు కృపాపోలీరాదు మళ్లీ వస్తాడు. యిటి కొచ్చేసరికి పొద్దుపుంది భోజనంచేసి అన్నయ్య చుట్ట అంటిస్తాడు. ఏమన్నా అంటా డనుకున్నాడు. ఏమీ అనలేదు. తెల్లవారింది.

"వొరేయ్-రాముడు! నీమనస్సు నచ్చిన పిల్లను చూసుకో. పెళ్లి చేసుకో. నాకిష్టమే నాకేం మరతులు లేవు. కులగోత్రాలు, అందచందాలు, సంగమ ర్యాదలు ఏమైనా సరే-మీరు సుఖపడటం నాకు కావలిసింది" అన్నమాటలకు రామ్మూర్తి చకితుడైనాడు. ఈమాటలు ఇలా వొస్తయ్యని తాను కల్లోగూడా అనుకోలేదు. అన్నయ్య తనకోసం సంబంధంపడకుండా చూస్తా డనుకున్నాడుగానీ. సంతోషం గుండెలకు ఎగతట్టింది. రామ్మూర్తి బొమ్మలాగు నిలబడ్డాడు.

"సువ్వెంచెయ్, దానికల్లా నేను హామీస్తాను. కానీ-వొక్కటిమాత్రం, వోపరనా వోకోతీవుంటే నాకు చాలు" అన్నాడు మళ్లీ అన్నయ్య. రామ్మూర్తి ఆడపిల్లలాగా తల వొంచుకున్నాడు.

"ఏంరా మాట్లాడవ్?"

"పరీక్షలుకానీ రాదుటండీ" అంటూ వొదినగారు కాస్త ఎగసంధోళించి, ప్రసంగాన్ని.

"రామూగూ!"

రామ్మూర్తి తల ఎత్తి చూచాడు.

"మూవరినమాట విన్నావా"

"ఊఁ"

అదిమాత్రం కుదరేపనిగాదు. ఈ నెలలోగా నీకు పెళ్లయిపోవాలి. దా, కూచో"

రామ్మూర్తి నుంచునేవున్నాడు.

"సంబంధం నన్ను చూసేమాటూనా, నువ్వేదైనా చూసి ఉంచావా?"

రామ్మూర్తి సిగ్గుపడ్డాడు.

"సిగ్గెందుకురా యీబాగ్యానికీ. యిదాళే బయలుదేరు. అమీతుమీ తేల్చుకో"

"ఊ"

"వోవేళ తియ్యని పుల్లని మాటలు చెప్పి పరీక్షలైనాకే పెళ్లంటేమాత్రం వొప్పుకోకు"

"ఊఁ"

యివాళమంచిది. తెలిసిందా? నీజాతక చక్రంగూడా తీసుకెళ్లు. వోవేళ అవసరం పడుతుందేమో"

"ఊఁ"

వోవారంరోజుల్లో అమీతుమీ తేల్చేశై.

"ఊఁ"

"యీయ్యాళ్లై రూపాయలు చాలా?" అంటూ అన్న అయిదు ఫరీరూపాయలకాయితాలూ యిచ్చి-మరోపని చూసుకోటం ప్రారంభించాడు.

నీయిష్టం కొదంటాములుగానీ, కాస్త నవ్వు మొహా-దాన్ని యాడవయ్యా అన్నది వొదిన. సీతని వీళ్లు మార్చేసుగానీ,చూస్తేనా...

రామ్మూర్తి సాయింత్రం నెమ్మదిగా బయలుదేరాడు. జ్యోతిషీలవద్దకుపోయి-జాతకం చూపించుకున్నాడు. పుష్కలం, సుఖస్థానంలో అక్కుచ్చలో ఉన్నాడులు. మీకు మీరుకోరిన స్త్రీ మీ భార్యఅయినుళ పెడుకుందని జోషీఫలం చెప్పి, అయిదురూపాయలు సొమ్ముచేసుకున్నాడు. రామ్మూర్తి సీతగారింటికి బయలుదేరాడు. శుభశకునాలంటే అల్లావుండాలి. నీడ్కో సినీమాకోసమే సీత-తీరుబడిగా యింటోళేవుంది. తకిట్టమైన చిరే కట్టుకుంది. రామ్మూర్తిని చూడగానే సన్నగా మందహాసంచేసింది పమిటపద్దుకుంది.

సీతతో యీ విషయం ఎలా ఎత్తాలో తోచలేదు. ఎదురుగా ఉన్న ఉదయ్ శంకర్ బొమ్మకేసి చూసిచూసి-నా పెళ్లికి నువ్వురావూ సీతా!' అన్నాడు. ఈ మాట తనకే వెల్తిగావుంది సీత నవ్వింది.

అన్నయ్య ప్రెషర్ తెస్తున్నాడు సీతా! అన్నాడు, కంప్లెయింట్ చేస్తున్నట్లు, ఓదార్పుగా, అన్నట్లు.

'ఏం సీతా!

సీతకనిబొమ్మలెత్తి చూసింది. రామ్మూర్తి తలకాయి వొంచుకు కూచున్నాడు.

'నవ్వు ఎదురు తిరుగూ!' అంది. భలే సలహా. యీమాత్రం సలహా తనకు తోచకపోలేదు. అనకున్నంత తేలికగాదు ఏదిన్నీ.

"సీతా, పరీక్షలయ్యాక ఏంజేస్తా...?" వొక వందపార్లు అడిగికడిగిన ప్రశ్న. యివాళ తను ఏది మాట్లాడినా బొంపుటంలేదు. పైగా ఏమిటో, గొంతుక 'ఏడుపు'కు దగ్గిరగా పలుకుతోంది.

"డాన్స్!" అంది.

"డాన్స్? పెళ్లి??"

"నాబదులుకూడా నువ్వు చేసుకో. నేను బాగా డాన్స్నేర్చుకుని ఉదయ్శంకర్ ట్రూపులోకలిసిపోతా—"

రామ్మూర్తిచెల్లించి పోయాడు. పైరంధ్రి అనకునిచేయిపట్టుకుని, పైరంధ్రి కాదేమ, పలుకుడని తెలిశాక కీచకుడు గూడా యిటి చెలించిఉండడు. రామ్మూర్తికి గుండెలు దబదబాకొట్టుకోటం మొదలెట్టాయి.

'ఆర్ యూ హ్యూరఫిటో?'

"యెస్"

రామ్మూర్తికి ఏమనాలో గూడాతోచనే లేదు. అన్నగారికి అబద్ధపుట్టించిన కిగగడుతుడు, కాస్త సీతకుగూడా కరుణించి గూడదూ?

"నన్ను ఏమంటావు సీతా-? అని రామ్మూర్తి అడిగాడు.

"నీయిష్టం"

"నన్ను పెళ్లి చేసుకోవూ? నన్ను-"

"సీత నవ్వింది. ఆనవ్వు ఎండిపోయిన శుభలేఖలాగా ఉంది."

"సీతా"

సీత పలకలేదు.

"నన్ను దగాచేస్తావాసీతా?"

"రామూ - ఏం మాట్లాడుతున్నావో గూడా తెలీటంలే. నీకేం ప్రామిస్ చేశాను? ఏం దగా చేస్తున్నాను?"

రామ్మూర్తి స్తంభించి పోయాడు: గ్రుడ్లప్పగించి చూస్తున్నాడు.

"మంచివాడివనదా అని యిన్నాళ్ళ పరిచయంలోకి తీసుకున్నాను. పెళ్లి చేసుకుంటానని ఎప్పుడూ అనలేదే."

మైసూరు వెంకటప్ప 'మృగశృంగచిత్రం' రామ్మూర్తి కళ్లక్కట్టినట్లయింది.

"నాకేస్టు, నాప్రాస్పిరిటీ నేను ఘూస్ చేసుకోటం దగా?"

రామ్మూర్తికి ఏమనాలో తెలీటంలేదు. ఉక్రోషం వొస్తోంది. తనకు అర్థం కైనాడు.

"నేను డాన్స్ నేర్చి - కాంటి కింటంతా టూర్ చేస్తా. వంటదానికి పని పురమాయిస్తూనూ, చాకలి పద్దురాసుకుంటూనూ చాలా రామ్?"

"ఈ కోతిమొహాన్నే - ఉదయ్శంకర్ రానిచ్చేది?"

రామ్మూర్తి అన్నతాను తన తమ్ముడికి ఈ విషయంలో యిచ్చిన స్వేచ్ఛను రామ్మూర్తి స్నేహితులకూ తన స్నేహితులకూ చెప్పేశాడు. అందరూ ఆయన్ను అభినందించేవాళ్లే. ఆయనమూరదృష్టిని కొనియాడేవాళ్లు గూడా ఉన్నారు ఒకరిద్దరు.

* * *

అన్నయ్య దూరదృష్టి రామ్మూర్తికి తెలిసింది. రామ్మూర్తి ధన్యుడని కుంగిపోయాడు. తన మధురమైన Dream ని అన్నయ్య నుగ్గుచేశాడు, ఇదీ మేలేమో సీత మాయలోంచి తప్పించాడు. మాయేముంది? డాన్స్ చెయ్యకవచ్చిందా ఏమన్నానా? నెమ్మదిగా ఐలే అది వొప్పుకునేది. పెనంమీదను లెట్టినట్లు పెళ్లిచేసి కిళితే ఎవత్తె ఒప్పుకుంటుంది. ఎంతికి గుడ్డలతో గొంతికలుకోస్తాడూ అన్నయ్య! తన ఉత్తరం చూసి సీత అభిప్రాయం మార్చుకుందో- అన్నయ్యకు కన్నంలో లేలుకుట్టిన ట్టవుతుంది. సీత జవాబు రానేవుంటుంది. పోస్టు జవాను పెందరాళే రాడేం?

నాలుగురోజులు అయినై. రామ్మూర్తితో అన్నగారు గానీ-వొదినగారు గానీ ఏ ప్రసంగమూ తీసుకురాలేదు. వోరోజున పోస్టు జవాన్ కవరు తెచ్చియిచ్చాడు. సీతదగ్గిరి నుంచి. పెళ్లి చేసుకుంటా నంటుందేమో. చేతిలో పడ్డ ఉత్తరాన్నైనా-చించటానికి కాస్త ఆలస్యం చేశాడు. నెమ్మదిగా నిట్టూర్చివిచాడు. తను రాసిన ఉత్తరం నాలుగు ముక్కలుగా చించి అంగులో ఉంది!

* * *

'నీయిష్టం వొచ్చినట్లు చెయ్యి అన్నయ్యా, మేం సుఖపడటంకన్న నీకు మట్టుకు ఏంకావాలి! నీవు ఏంచెబితే అదేవాకు తారకం. అని రామ్మూర్తి వోకాయితం మీద రాసి అన్నకు యిచ్చాడు. తాళి చెబుతామనుకున్నాడు, గానీ రామ్మూర్తి అంతస్థైర్యం రాలేదు, పాపం.

చేనేత కార్మికుల క్లిష్టదశ

తూర్పుగోదావరిజిల్లా

చేనేత కార్యనిర్వాహకవర్గంవారి ప్రకటన

జిల్లాచేనేత కార్యనిర్వాహకవర్గం రాజమండ్రిలో సమావేశమై చాలాముఖ్యమైనవి 8 తీర్మానములు చేసినారు. అభ్యరుసు ఈదిగువ ప్రకటన చేయబడినది. ఈజిల్లాలో మే 2 వ వారమునుండి నూట్లు సీలింగురేట్లకు దొరకక దొంగ మార్కెట్టు చెలరేగుతూ వున్నది. రానురాను ఇప్పటికి నెం. 80 నూలు అసలేలేదు. దొంగమార్కెట్టులో కూడా దొరకటలేదు. ముఖ్యముగా ఉప్పాడచుట్టు ప్రక్కల చెయ్యిచేసిన కుటుంబాలు చాలా ఆందోళనపడుతున్నారు. నెం. 60 కూడా ఎంచుమించుగా ఈస్థితిలో వున్నది.

నెం. 80 రు బండారులంక కేంద్రములోను ఉప్పాడకేంద్రములోను ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ సన్నూలను ఉపయోగించేవారు వెంటనే ముతకనూలు పనిలోనికి మారడానికి సాధ్యముకాదు. ఈమధ్యలో ఒకమాసం పనిమట్లు మార్చుకోవడానికి వ్యవధికావలయును. అప్పుడుకూడా సన్నసేతకు అలవడిన మనిషి ముతుగు నేస్తే సగకు పాడై మార్కెట్టులో చలామణీకాదు.

నెం. 40 సీలింగురేటు మీద రు 2-4-0 ఎక్కువ ఇస్తే దొంగమార్కెట్టులో కొంతి వరకు నిన్నవరకు దొరికినది. కాని ఇది ఇంకాచాలా పెరిగిపోతూంది. నెం. 20 రు ఈ జిల్లాలో కేవలం 3 మిల్లులు ఉండటవల్ల "సీలింగు రేటు" మీద రు 1/- జా సీమీద ప్రస్తుతం వరకునొయడుతుంది. కాని ఆ జమంత్రిలో మిల్లు ఆగిపోవడంవల్ల నెం. 20 నూలుసప్లయి కూడ విమర్శస్థితికి వస్తూనేవున్నది

ఈజిల్లాలో మెట్టిత్తరమీద నెం. 40 ఎక్కువగా అవసరం. ఈ నూలుకూడా స్టాకు అయిపోవచ్చిందన్నీ, 1, 2 రోజులలోనే క్లిష్టదశ రావచ్చునని యీ ఆందోళనజిల్లా అంతా బయలుదేరింది. ఈ జిల్లాకు ప్రధానమైనది ద్వారపూడిసంత. గత బుధవారం సంతలో నెం. 20 తప్ప ఇంక ఏనూలుస్టాకు లేక హాహాకారాలు బయలుదేరాయి. తిరువాత ద్రాక్షారామ, తుని సంతలుకూడా ముఖ్యమైనవే. అక్కడకూడా పరిస్థితి: పమించిపోయినవి. ఇసాక్ కంపెనీ అనేనూలు టోకువర్తకులు కాకినాడలో చాలా పెద్ద వ్యాపారము గత రెండు సంవత్సరములు చేస్తున్నారు. అన్ని సెంటరుమార్కులు ఖద్దర, కోయంబత్తూరు, అహమదాబాదుమిల్లుల నుండి ఈజిల్లాకు దిగుమతిచేసే వర్తకులదగ్గిలోను వీరిది చాలా పెద్దరంగమే. వీరి లైసెన్సు ఈసంవత్సరం కౌన్సిల్ చేయబడినది దానివల్ల ఏర్పడినలోపం తక్షణం ఏసహకారకేంద్రసంస్థకో అంతటివిగా జిల్లా నూలు సప్లయిచేసే బాధ్యతను ఇచ్చి తీర్చితే బాగుండును. కాని ఇంతవరకు అవకాశం లేదు.

ఈ ప్రమాదములు సమస్యలకు డిల్లా చేనేత కార్మికులు బయటపడాలి అంటే వెంటనే ఈదిగువపనులు జరుగవలసియున్నవి.

(1) నూలుబట్టలు కంట్రోలుపరిపాలనలో మనదేశములో గతసంవత్సరాలలో అనేక క్లిష్టపరిస్థితులు వచ్చినవి. మొదట్లో అనుకోని ఇబ్బందులు అనేకముగా రాష్ట్రీయ టెక్స్టైల్ కమీషనర్లు ఎదుర్కొనవలసి వస్తూంది. తరుచుగా పరిస్థితులలో పెద్ద మార్పులు వచ్చినందువల్ల క్రొత్తరూల్సు పాస్ చేస్తున్నారు. వాటివల్ల కొత్తశాఖలు టెక్స్-టైల్ కంట్రోలుడిపార్టుమెంటు మీద పడుతున్నాయి. ఈమధ్యను మన రాష్ట్రములో 2 మిల్లులయొక్క వ్యాపారహక్కును ప్రభుత్వము స్వాధీనపరచుకొన్నది. ఉదాహరణగా - "పైనీరుమిల్సు" వరుకు కావలసినవారు మిల్లుకు చేరుగా వ్రాయవద్దనిన్నీ, తనకు తెలియపరచవలసిందనిన్నీ ఒకనెలక్రిందట రాష్ట్రీయకమీషనరుగారు పత్రికాప్రకటన చేశారు. ఆ తక్షణం వారికి చాలామంది తమకు కావలసిన వరకును తెలియపరచుకున్నారు. కాని ఇంతవరకు కమీషనరుగారి నుండి ఎవరికీ జవాబు వచ్చియున్నట్లేలేదు. మిల్లుకో సాధారణంగా ఈకాలయాపన జరుగదు. ఈమిల్లులను వ్యాపారభాగము ఒక్కటిగాని లేక ఉత్పత్తి వ్యాపారములు రెండుభాగములు గాని ప్రభుత్వము స్వాధీనపరచుకోవడమనేది యుద్ధానంతరంవరకూ ఉండుటచేత అనుకోవచ్చు. ఇది డిపార్టుమెంటుమీద అదనపుబాధ్యతి మోపుతూంది. డిపార్టుమెంటులో ఏమార్పు అవసరంజరిగినా సరకులలో చెల్లవలసిన కేంద్రములకు నూలుగాని గుడ్డగాని జేర్లరు. ఈపరిస్థితులు తక్షణం నక్కబడుటకు ఒక "డిప్యూటీ టెక్స్టైల్ కమీషనరు" పోస్టు కల్పించుట అవసరమని తోచుచున్నది. ఈ ఆఫీసరు ప్రభుత్వం కమాండరు చేసిన బిల్లులలోని పనికు ఎక్కడెక్కడికి పోవాలో డైరెక్టు చేయుటమే కాకుండా రాష్ట్రం మొత్తి మీద ఏకేంద్రములకు నెలకు ఎంత సరుకు పోవాలి? అందులో కమాండరు సరుకు ఎంత? మిగిలిన సరుకులు ఏమిల్లుది పోవాలి? మొదలైన విషయములను దాచుకోవచ్చును సరకులలో ప్రతీ చేనేత కేంద్రము కూ నూలు సప్లయి కాకపోవడం అనగా పనిలేక కార్మికులు పిల్లలతో పస్తుండడం అని ప్రభుత్వం గుర్తించాలి. సరకు సప్లయి తక్కువ డిమాండు ఉన్న ఈరోజులలో ప్రయివేటు వర్తకుల ద్వారా వ్యాపారం జరుగుటకన్న సహకార సంఘాలద్వారా వ్యాపారం జరుగుటవల్ల ప్రజలకు ఎక్కువ వ్యాపారము జరుగును. ప్రస్తుతం ఈ సహకార సంఘములు చేనేత కార్మిక వర్గానికి ఉపయోగపడాలి అంటే వారికి సమయంలో ప్రధానసమస్య అయిన నూలు సప్లయి సమస్యను తీర్చకూడదు. ప్రభుత్వం వారు 1939 దగ్గిరనుండి నూలువ్యాపారం ప్రారంభించేనాటికి లైసెన్సులు దక్కుచేసినవారిలో పనికొచ్చే సంఘములకు మినహాయింపు ఉండవలెను తిరిగి గోదావరి జిల్లాలో ఒక్కటి కేంద్రములో తప్ప మిగతా అన్ని కేంద్రములలో చేనేత సహకార సంఘములున్నాయి.

(రిపోర్టు మీదుగు)

హెచ్చరిక! హెచ్చరిక!!

TRADE MARK

ఇందువలన ఎల్లరకును తెలియపరచుట ఏమనగ, మా యొక్క లోకప్రసిద్ధ "జండు" ఆయుర్వేదఔషధములు అన్నిచోట్లయందును మా ఏజంట్లల్ల అమ్మబడుచున్నవి. ఈప్రకారము "జండు" ఔషధములు అమ్మబడుట కోర్వలేక, కొందరు యితరమందులను, మా "జండు" ఔషధములు అని జనులను మోసపుచ్చుచు, అమ్ముచున్నారు. అట్లు మాపోలిపండ, ప్రతిఔషధము పాకేజీపైనను, బుడ్డపైనను పైన కనుబరచిన "ధన్వంతరి"మార్కు" చూచిదను, యందుబ చూచిన ఎంతమాత్రము మోసముయుండదు. "జండూ ఆయుర్వేద ఔషధములు" అన్నిచోట్లయందును మా రిజిస్టర్డు ఏజంట్లయొద్ద మాత్రమే దొరకును.

జండు ఫార్మసూటికల్ వర్క్స్.

మద్రాసు ఏజంట్లు: దామోదర్ & కంపెనీ, 118 సైదాపేట్ అప్పనాయకన్ వీధి, పి.బి.

ఇప్పుడే మీగృహనిర్మాణాన్ని ఏర్పాటు చేసుకోండి.



మీరు నిర్మించబోయే గృహం మీ అవసరాలకు సరిపోయే పద్ధతులలో తయారు కావాలి. ఇప్పటినించే ఆవిషయం ఎంత సూక్ష్మంగా ఆలోచిస్తే అంత సౌకర్యంగా వుంటుంది. మీరు ఆ గృహంలో నివసించే టప్పుడు.



"ది మోడరన్ హౌస్ ఇన్ ఇండియా".



బొమ్మలతోనున్న ఈ పుస్తకం మీకు అనేక కొత్త పోకడలను సూచించగలదు. పోస్టేజీ నాలుగు అణాలుగాక వెల రూ. 1. మీ ప్రత్యేక అవసరాలకు కావలిసిన సలహా కాంక్రీటు ఎసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి వద్దనుంచి ఎల్లప్పుడూ లభించగలదు. పుస్తకానికి, సలహాకు రాయండి. డిపార్టుమెంటు 103 / D కాంక్రీటు ఎసోసియేషన్ ఆఫ్ ఇండియా 199, మౌంటు రోడ్డు, మదరాసు.

ఎ.సి.పి. బెల్లియా సిమెంటు

డిస్ట్రిబ్యూటర్లు: ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

దగ్గు ఉబ్బసము ఆయాసము మొదలగు

అన్ని శ్లేష్మవ్యాధులకు

అన్ని కాలములయందును,

అమోఘముగ పనిచేయును.

"కాశ్మీర్ దగ్గులజోడి"

పెల సీసా 1-కి రు. 2-0-0

అన్నిచోట్ల దొరకును.

సోలు ఏజంట్లు:—

"గిరిజా కంపెనీ,"

రాజమండ్రి.

ఫ్యాక్టరి - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు

నెం. 61228 రు

రిజిస్టర్డు

నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 2-8-0 లేసరిసైజు కమలం 1-కి రు. 1-12-0

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 2-4 రాయల్ స్టార్ వజ్రములు లేసరిసైజు కమలం 1-కి రు. 1-2

రాళ్లుపెట్టిన నగలు అర్థర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు అర్థర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. వి. నరసిమ్మలు నాయుడు, షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

స్వంత ఆరోగ్యసుఖము నిమిత్తము

ఐటియాల్ విష సంబంధమయిన గాయాలను నివారణచేసే చక్కని మందు; అనుకూల కరిమళము గలది. నొరు కడుక్కోడానికీ, పుక్కిలింత పట్టడానికీ, నోటి దుర్గంధం పోగొట్టి పరిమళ సుఖం కలిగించడానికీ నమ్మకమయినది ఐటియాల్.

I.T.L.

ఐటియాల్ ఉత్తమ క్రిమి నివారణి

సెల్లింగ్ ఏజెంట్లు: బెస్ట్ అండ్ కంపెనీ లిమిటెడ్ IM46